15

విషయము నం. 213

ప్లానింగు ఆర్ఓసి.నం.3255/86, జి3,

విషయము :- అనకాపల్లి మునిసిపాలిటీ టి ఎస్.నం.31/2 జనరల్ మార్కెట్టు వార్డులో సవరించిన లేఅవుటు ఆమోదము కొరకు.

- - - - - - - -

అనకాపల్లి మునిసిపాలిటీ కమీషనరు, వారి యొక్క లేఖ ఆర్ సి.నం.9170/85, జి1, తే 6-9-86 దీలో, అనకాపల్లి జనరల్ మార్కెట్టు వార్డు టి యెస్.నం.31/2లో ని ఎ 1.61 సెంట్లు విస్తీర్ణమునకు, శ్రీ ఎ సత్యారావు మరియు వారి బృందము యొక్క లేఅవుటు ప్లాన్లు ఈ ఆమోదము కొరకు పంపి యున్నారు.

ఇదివరకు 15 ప్లాట్లుతో టెంటటివ్ లేఅవుటు తయారు చేయబడినది. అది వైస్‌చైర్మన్ గారిచే తే 17-1-87 దీన ఆమోదించబడినది. కావలసిన ఖాళీ స్థలమునకు ~~మార్కెట్టు రేటు చెల్లింపు నిబంధనకు~~ మార్కెటు రేటు చెల్లింపు నిబంధన పెడుతూ, ఆ లేఅవుటును ఆమోదించుటకు ఉడా వారి యొక్క తీర్మానము నం.198, తే 24-2-87 దీలో తీర్మానించి యున్నది.

అటు తరువాత ఆ ధరఖాస్తుదారుడు వారి లేఖ తే 7-3-87 దీలో వారు కోరిన ప్లాట్లు విస్తీర్ణము తగ్గించవద్దని కోరి యున్నారు మరియు కావలసిన 10 శాతము ఖాళీ స్థలమున కు మార్కెటు రేటు చెల్లించుటకు సిద్ధముగా ఉన్నట్లు తెలియ పరిచినారు.

ఈ కింద నుదహరించిన భూమి ఉపయోగములో ఆ లేఅవుటు ప్లాను తయారు చేయబడినది.

| | ఎ. సెంట్లు | శాతము |
|---|---|---|
| మొత్తం ప్లాట్లు | 1.61 | |
| ప్లాట్లు ఏరియా | 1.36 | 84.47 శాతము |
| రోడ్లు ఏరియా | 0.25 | 15.53 " |
| ఖాళీ స్థలము | — | — |
| మొత్తం | 1.61 | 100 శాతము |

మొత్తం ప్లాట్లు 17,
సరాసరి ప్లాటు సైజు 36' ఇంటు 90'

మిగిలిన 10 శాతము ఖాళీ స్థలము (351.5 స్క్వేరు మీటరు) నకు ఈ కిందనుదహరించిన మార్కెటు విలువను ఆ ధరఖాస్తుదారులు చెల్లించవలసి యున్నది.

మార్కెట్టు విలువ (351.5 చ మీ నకు)

$$\frac{351.5 \text{ ఇంటు } 1.196 \text{ ఇంటు } 46,000}{4840} = 3995.48 \text{ పై లేక}$$

రూ.3996/-లు.

ఇందుమూలముగా, అంగీకరించినట్లైతే, సరైన మార్కెటు విలువగా రూ.3996/-లు (మూడు వేల తొమ్మిదివందల తొంభై ఆరు రూపాయలు) మాత్రము చెల్లించు నిబంధన పెడుతూ ఈ సవరించిన లేఅవుటు ను ఆమోదించవలసి యున్నది.

ఈ విషయము ఆమోదముకొరకు ఉడా వారి ముందుంచడమైనది.

213 ఆమోదించడమైనది.